# 2011 రాశిఫలాలు

## సింహం

**జనవరి** ఈ మాసం కొత్త విషయాలు గ్రహిస్తారు. ఇంటాబయటా మీదే పై చేయిగా ఉంటుంది. సన్నిహితుల నుండి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు. సంఘసేవా కార్యక్రమాలలో ఆసక్తిచూపుతారు. ప్రముఖు లతో క్రియాశీలాత్మక చర్చలు జరుపుతారు. కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కార మవుతాయి. భాగస్వామ్య వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగాలలో ఎదురైన చికాకులు తొలగుతాయి.గ్రహణ జాగ్రత్తలు పాటించండి. భూముల క్రయవిక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు. నిత్యం ఆదిత్య హృదయం పఠించండం చెప్పదగినది.

**ఫిబ్రవరి** ఈ మాసం ప్రభుత్వ సంబంధమైన పనులు సానుకూల పడతాయి. గతంలో కాదని తిరస్కరించిన వ్యవహారాలను పునఃపరిశీలించుకోవలసిన పరిస్థితులు ఏర్పడతాయి. సంగీత, సాహిత్యాలు అధికంగా ఆకర్షిస్తాయి. స్తబ్దతలో ఉన్న కార్యక్రమాలలో చలనం తీసుకురావడానికి గాను మీరు చేసే ప్రయత్నాలు నామమాత్రంగా ఫలిస్తాయి. వృత్తి, ఉద్యోగాల పరంగా యధాతథ స్థితి కొనసాగుతుంది. కారణాలు ఏవైనప్పటికీ అన్యమనస్కంగా ఉంటారు. ఏకాగ్రత లోపిస్తుంది. దూరప్రాంత ప్రయాణాలకు గాను తేదీలను ఖరారు చేసుకుంటారు. నిత్యం అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయడం చెప్పదగినది.

**మార్చి** ఈ మాసం చేపట్టిన కార్యక్రమాలలో విజయం సాధిస్తారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. ఋణాలు తీరుస్తారు.ప్రముఖులను కలుసుకుని ఆసక్తికరమైన విషయాలు తెలుసుకుంటారు. సంఘంలో గౌరవ ప్రతిష్టలు పెరుగుతాయి. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. సోదరులను మిత్రులను కలిసి సంతోషంగా గడుపుతారు. వృత్తి, వ్యాపారాలు సానుకూలంగా ఉంటాయి. ఉద్యోగాలలో పదోన్నతి అవకాశాలు మీరు ఆశించిన స్థాయిలో ఉండవు. ప్రయాణాలు అలసటకు గురి చేస్తాయి. లక్ష్య సాధన కోసం అవిశ్రాంతంగా శ్రమిస్తారు.

**ఏప్రిల్** ఈ మాసంలో కీలకమైన వ్యవహారాలను, ముఖ్యమైన నిర్ణయాలను తాత్కాలికంగా వాయిదా వేయండి. ఆర్థిక విషయాలలో మెలకువలు అవసరం. కుటుంబ వాతావరణం మెరుగ్గా ఉంటుంది. రాజకీయ రంగంలోని వారు జాగ్రత్తగా మెలగవలసిన కాలం. ప్రత్యర్థుల ప్రణాళికలను గమనిస్తూ...కాలం కోసం వేచి ఉంటారు. ఆహార, ఆరోగ్య నియమాలను ఎంతగా పాటిస్తే అంతగా లాభపడతారు. ఈ మాసంలో శివాలయంలో రుద్రాభిషేకం చేయించుకోవడం, నిత్యం సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించడం చెప్పదగినది.

Copyright © 2011 mulugu.com All Rights Reserved

**మే** ఈ మాసం వ్యవహారాలు నిదానంగా సాగుతాయి. వ్యక్తిగత పురోభివృద్ధికి మరింతగా శ్రమించవలసి ఉందని భావిస్తారు. ఆర్థిక స్థితిగతులు అంతంత మాత్రంగానే ఉంటాయి. ఉపయుక్తంలేని బాధ్యతలను స్వీకరించవలసి వస్తుంది. సలహాలు, సూచనలు ఇచ్చే వారు ఎక్కువగా ఉంటారు. విధానపరమైన ముఖ్య విషయాలలో మీ అభిప్రాయాలలో రాజీధోరణి ఏర్పడుతుంది. వ్యాపారస్తులు తమ అనుభవాన్ని రంగరించి మెలకువతో మెలగగలిగితే నష్టాల నుండి బయటపడగలుగుతారు. ప్రత్యర్థ వర్గాన్ని ఎదుర్కొన వలసి వస్తుంది. నిత్యం అష్టమూలికా గుగ్గిలంతో గృహంలోనూ, వ్యాపార కేంద్రంలోనూ ధూపం వేయడం చెప్పదగినది.

**జూన్** ఈ మాసం పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. అవకాశాలు ప్రయత్నం మీద లాభిస్తాయి. ఆర్థిక లావాదేవీలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. దూరపు బంధువులను కలుసుకుని సంతోషంగా గడుపుతారు. ఇంటిలో శుభకార్యాలు జరుగుతాయి. దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించుకొనడానికి మధ్యవర్తులను ఆశ్రయిస్తారు. పెట్టుబడులకు తగిన లాభాలు పొందడానికి వేచి ఉండవలసి ఉంటుంది. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు రాగలవు. నూతన వస్తు, వస్త్రాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. ఓ వర్గానికి చేరువ అవడానికి గాను మీరు చేసే ప్రయత్నాలు కలిసి వస్తాయి. క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తారు. గ్రహణ జాగ్రత్తలు పాటించండ

MULUGU.COM

**జూలై** ఈ మాసం కార్యదక్షతను కనబరుస్తారు. అయితే మానసిక వత్తిడి అధికంగా ఉంటుంది. కోర్టు తీర్పులు అనుకూలమైన మలుపు తిరుగుతాయి. తమ స్వార్థాన్ని దృష్టిలో ఉంచుకొని తాత్కాలికంగా మీలో స్నేహం నటిస్తున్నది ఎవరన్నది తెలుసుకోగలుగుతారు. మీ మనోభావాలను అర్థం చేసుకుని అధికార గణం వలన లాభపడతారు. కిందపడ్డా మీదే పై చేయి అన్నవిధంగా మొండిగా వ్యవహరిస్తారు. ధన వ్యయం అధికంగా ఉంటుంది. అయితే ఖర్చులు శుభకార్యాలకు సంబంధించినవి కనుక ఎక్కువగా ఆలోచించరు. విద్యారంగంలో సంతాన పురోభివృద్ధి బాగుంటుంది. మీ సంతోషానికి కారణం అవుతుంది.

**ఆగస్టు** ఈమాసం సక్రమంగా బాధ్యతలను నెరవేరుస్తారు. సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. ఆశించిన ఋణాలు లభిస్తాయి. విదేశీయాన వ్యవహారాలు సానుకూల పడతాయి. అర్థంలేని వివాదాలు చోటు చేసుకుంటాయి. వీటిని మీరు ఎంతమాత్రం లక్ష్యపెట్టరు. అంతర్లీనమైన వేదాంత ధోరణిని కనబరుస్తారు. అన్ని పనులు కార్యాలయంలో మీరే ముందుండి చూసుకోవలసి వస్తుంది. అందుకు తగిన ప్రతిఫలం మాత్రం మీకు ప్రస్తుతం లభించదు. ఈ శ్రమ భవిష్యత్తుకు ఉపకరిస్తుంది. గృహంలో ఒకరికి నూతన ఆదాయ మార్గం లభిస్తుంది. నిత్యం హనుమాన్ చాలీసా పఠించండి.

Copyright © 2011 mulugu.com All Rights Reserved

**సెప్టెంబరు** ఈ మాసం ఆర్థిక పరిస్థితి అంతంమాత్రంగా ఉంటుంది. వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగ మిస్తారు. ఆరోగ్యం, వాహనాల విషయంలో మెలకువ అవసరం. నిత్యం అష్టగణపతి పీఠాన్ని పూజించండి. ఇంటి నిర్మాణ యత్నాలు సాగిస్తారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు పొందుతారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. దూరదృష్టితో వ్యవహరించి కొంత ధనాన్ని మదుపు చేస్తారు. సహోదర వర్గంతో ఏర్పడిన భేదాభిప్రాయాలు మబ్బుల వలే విడిపోతాయి. ఉష్ణసంబంధితమైన ఇబ్బందులు చోటు చేసుకుంటాయి. సాంకేతిక విద్యారంగంలోని వారికి అనుకూలంగా ఉంటుంది.

**అక్టోబరు** ఈ మాసం ఎదురుచూస్తున్న అవకాశాలు లభిస్తాయి. నూతన కాంట్రాక్టులు దక్కుతాయి. గృహం, వాహనాల కొనుగోలు యత్నాలు ముమ్మరం చేస్తారు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఉద్యోగులకు హోదాలు లభిస్తాయి. రాజకీయ పారిశ్రామిక రంగాల వారికి విదేశీ పర్యటనలు వుంటాయి. షేర్లు భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. మంచి మాటలతో మోసగించే నయవంచకులు మీకు సన్నిహితంగా మెలుగుతారు. ఇటువంటి వారిని గుర్తించి వారి విషయంలో జాగ్రత్తగా వ్యవహరించండి.

MULUGU.COM

**నవంబరు** ఈ మాసం శ్రమకు తగిన ఫలితం పూర్తి స్థాయిలో లభించకపోయినా...ఎంతో కొంత ప్రతిఫలం దక్కుతుంది. వ్యర్థమైన ఖర్చులు, ప్రయాణాలు, అర్థం లేని గొడవలు, పంచాయితీలు విలువైన సమయాన్ని హరిస్తాయి. మనుషుల పట్ల నమ్మకం సడలుతుంది. రహస్య పెట్టుబడిబెట్టిన వ్యవహారాలు న్యాయపరమైన చిక్కుల్లో పడతాయి. పొదుపు క్రమశిక్షణ మీకు రక్షణగా నిలుస్తాయి. సంతృప్తి చెందే మీ నైజం వలన ఇబ్బందులను తట్టుకోగల మనోధైర్యాన్ని కలిగి ఉంటారు. ఇష్టంలేకపోయినా ముఖ్యస్థానాలలోని ఒకరితో కావాలని సాన్నిహిత్యాన్ని పెంచుకుంటారు. నిత్యం సిద్ధగంధంతో శ్రీ వేంకటేశ్వ స్వామి వారిని అర్చించండి.

**డిసెంబరు** ఈ మాసం సాంకేతిక పరమైన ఇబ్బందులు తొలగి ఉన్నతవిద్యను అభ్యసించడానికి గాను బ్యాంక్‌లోన్లు మంజూరవుతాయి. మీ శ్రమకు ఫలితాలను అందుకోగలుగుతారు. చిన్నపాటి పెట్టుబడులతో మీరు ప్రారంభించాలనుకున్న వ్యాపారాలకుగాను కావలసిన వనరులను సమీకరించుకోవడంలో తలమునకలై ఉంటారు. నూతన ఆర్థిక ప్రణాళికను రూపొందించుకుంటారు. కారణం లేని చికాకులు చోటు చేసుకుంటాయి. ఎవరినీ ఏమీ అనలేని పరిస్థితి అలాగని సర్దుకుపోలేని పరిస్థితి ఏర్పడుతుంది. సరికొత్త వ్యూహాలను అమలు పరచడానికి సరియైన సమయం కాదు. గ్రహణ జాగ్రత్తలు పాటించండ

Copyright © 2011 mulugu.com All Rights Reserved